


Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం, 16 సెప్టెంబర్ 2024

పేజీలు: 03


## తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన కాలనీ వాసులు.

బీర్కూర్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్



బీర్కూరు మండల కేంద్రంలోని వైయస్సార్ కాలనీలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ ద్వారా వచ్చే త్రాగునీరు రాకపోవడంతో ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. త్రాగడానికి నీరు రాకపోవడంతో గత నాలుగు రోజుల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని, కాలనీవాసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు అందిస్తున్న సంబంధిత కాలనీవాసులకు నీరు సరిపోకపోవడంతో ఇబ్బందుల పాలవుతున్నామని, సమస్యను గుర్తించి అధికారులు త్వరగా మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని, అలాగే కాలనీలో ఉన్నటువంటి ముళ్ళ పొదలతో ఇంట్లోకి పాములు వస్తున్నాయని కాలనీవాసులు గ్రామ పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. ఆయన స్పందించి త్వరలోనే సమస్యకు పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు.

## టీపీసీసీ ప్రమాణ స్వీకారానికి వెళ్లిన నాయకులు

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 15






టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి మాక్లూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైదరాబాద్ బయల్దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవి ప్రకాష్ మాట్లాడుతూ., నిజామాబాద్ ముద్దు బిడ్డ అయిన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు టిపిసిసి ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, విండో చైర్మెన్ అశోక్, జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ నాయకుడు పీర్సింగ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జైల్ సింగ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ మండపాలను సందర్శించిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్





కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 15

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కుమారుడు, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ శనివారం రాత్రి కామారెడ్డి పట్టణంలో గల్లి గల్లిలో సుడిగాలి పర్యటన చేశారు. శనివారం అర్ధరాత్రి వరకు కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీల్లోని డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పర్యటిస్తూ గణేష్ మండపాలను సందర్శించారు. గణేష్ మండపాలను సందర్శించాలంటూ పెద్ద ఎత్తున యువత వచ్చి కోరడంతో సానుకూలంగా స్పందించి గల్లీ గల్లీకి వెళ్లి స్థానిక యువతతో పాటు వివిధ సంఘాలు, వ్యాపార సంఘాల ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడికి పూజలు నిర్వహించారు. స్థానిక యువతతో కలిసి స్టేషన్ రోడ్, రైల్వే స్టేషన్, సిరిసిల్ల రోడ్, గంజి రోడ్, సుభాష్ రోడ్, హరిజన వాడ, ముధం గల్లి ఏరియాలో పర్యటించారు. ఆయా బస్తీలు, కాలనీల్లోని గల్లీగల్లీకి తిరుగుతూ గణేష్ మండపాల వద్దకు వెళ్లి గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువత వెంట రాగా వారితో కలిసి కలియ తిరిగారు. మధ్యాహ్నం తర్వాత ప్రారంభమైన గణేష్ మండపాల సందర్శన రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. దాదాపు 50 కు పైగా గణేష్ మండపాలను సందర్శించారు. ఒకవైపు గణనాథులను దర్శించుకుంటూనే, మరోవైపు యువతతో కలిసి సెల్ఫీలు దిగుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కామారెడ్డి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుడిని కోరుకున్నాను అని అన్నారు.





## వీడీసీ భూమి కబ్జాపై బిజెపి నాయకులు నోరు మెదపడం లేదు

బిక్కనూర్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని స్థానిక పెట్రోల్ పంపు సమీపంలో గ్రామ అభివృద్ధి కమిటీకి సంబంధించిన 10 గుంటల భూమి కబ్జాకు గురైతే అఖిలపక్ష సభ్యులు, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ సభ్యులు స్పందించి కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తే, బిజెపి నాయకులు ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం లు ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం కోసం పట్టణానికి చెందిన ప్రజలనుండి రూపాయి రూపాయి వసూలు చేసి 10 గుంటల భూమిని కొనుగోలు చేస్తే, ఇప్పుడు కొందరు నాయకుల వల్ల భూమి కబ్జాకు గురైందని, ఈ విషయంలో బిజెపి నాయకులు స్పందించకుంటే భూమి కబ్జా చేసిన వారితో లోపాయికారి ఒప్పందం ఉందని ప్రజలు నిలదీస్తారని, వెంటనే బిజెపి నాయకులు స్పందించాలని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి పట్టణ నాయకులు చెప్పాలని సూచించారు. వినాయక నిమజ్జనం తర్వాత అన్ని కుల సంఘాలతో కలిసి కబ్జాకు గురైన విడిసి భూమిని స్వాధీనం చేసుకొని అతిథిగృహం నిర్మిస్తామని వారు ప్రకటించారు.



## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం విజయవంతం.





**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 15** : మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు రక్త దానం చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మర్కజి మిలాద్ కమిటీ, మదీనా మసీద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో భాగంగా 74 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుండి మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు రక్తదాతలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్) తరఫున అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావలిస్తే అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని ఐవీఎస్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, మత పెద్దలకు, నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది. పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ., రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయమని, రక్తదానం ప్రాణదానంతో సమానమేనని, రక్తదానానికి ముందుకు వచ్చిన యువతకు అభినందనలు తెలిపి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ అధ్యక్షులు ఖదీర్,సమీర్,అన్వర్, ముజాహిద్, సజ్జాద్, ఆమెన్, యాసీన్, మస్రత్,అస్రార్, మహమ్మద్ అజ్మత్, పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, రెడ్ క్రాస్ డివిజన్ సెక్రెటరీ జమీల్ హైమద్, మత పెద్దలు పాల్గొనడం జరిగింది.

## టిపిసిసి అధ్యక్షుడి ప్రమాణస్వీకారానికి హాజరైన నాయకులు

**బిక్కనూర్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్యాల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు గాంధీభవన్కు తరలి వెళ్లి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం టి పి సి సి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే.

**బోధన్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్.**



ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని యస్ వి డిగ్రీ కాలేజ్ లో తెలంగాణ సాయుధ పోరాటం సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మొదట జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ., సీతారాం ఏచూరి విద్యార్థి దశలో నుండి కమ్యూనిస్టు ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారని అన్నారు. ఆయన తన జీవితాంతం భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి తీవ్రంగా కృషి చేశారని అన్నారు. పుట్టింది బ్రాహ్మణ కుటుంబమైన ఉన్నత వర్గానికి చెందిన ప్పటికీ నిరంతరం ఈ దేశంలోని ప్రజల కోసం కార్మిక వర్గం కోసం సమ సమాజం కోసం ఆలోచించేవారు అన్నారు. దానికోసం తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటం అన్నారు. ఆనాడు దేశ్ముఖ్ల దొరల భూస్వాముల పటేల పట్వారిల పెత్తనానికి దోపిడీలకు వ్యతిరేకంగా ఈ పోరాటం జరిగిందని అన్నారు. అయితే నేటి అధికారంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం రాజుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా వక్రీకరించడం సరికాదని అన్నారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది తెలంగాణ ప్రజలు అమరులు అయ్యారని తెలిపారు. మీరు త్యాగాల ఫలితం వృధా కాలేదని 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని అన్నారు. కావున పోరాడితే పోయేవి బానిస సంకెళ్లు అని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు తప్ప ఎవరు కారని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తి తో ప్రజలు తమ హక్కులకై ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. శంకర్ గౌడ్ మరియు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వై. గంగాధర్ జంగం, గంగాధర్ నన్నే సాబ్ నాగేశ్వర్, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి సిర్పలింగం మరియు సిపిఎం నాయకులు దాసు, గోపి, పత్రి ఎల్లయ్య, షేక్ నజీర్, పోశెట్టి, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, సత్యనారాయణ, సాయిలు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదానం..

**రాజంపేట, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**





రాజంపేట మండలం కేంద్రంలోని ఏకదంతా ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బని శ్రీకాంత్, సోమనాథ్, మహేష్, శ్రావణ్, రాజేందర్, ఇమ్రాన్, రవి, గ్రామ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భారీగా ఇసుక వాహనాలు పట్టివేత

**బిచ్కుంద, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**



బిచ్కుంద మండలం గుండా అక్రమంగా భారీ వాహనాల్లో తరలి పోతున్న నాలుగు ఇసుక టిప్పర్లు మరియు మరో లారి పట్టుబడినట్లు బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు పోతంగల్ వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు టిప్పర్లు మరియు ఒక లారీ లను బిచ్కుంద మండలంలోని పత్లాపూర్ గ్రామ శివారు పరిధిలో రోడ్డు మార్గాన్న అక్రమంగా తరలిస్తున్న తరుణంలో పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. సదరు ఇసుక టిప్పర్లు, ఇసుక లారీలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేనందున వీటి పైన కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన శోభయాత్రలు



రెంజల్ సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 15 : రెంజల్ మండలంలోని బోర్గం, కందకుర్తి, బాగేపల్లి, కూనేపల్లి, దండిగుట్ట, దూపల్లి గ్రామాలలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణపతి నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి తొమ్మిది రోజులపాటు ఉదయం-సాయంత్రం వేళలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించి ఉండ్రాలతో, నైవేద్యాలను సమర్పించారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టగా, డీజే, బ్యాండ్ భజంత్రీల, యువతీ,యువకులు డాన్సులు, కోలాటాలు చేపట్టారు. నిమజ్జన శోభ యాత్రలో ఎటువంటి అవం చనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సాయన్న బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు, కమిటీ నిర్వాహకులు, మండపాల నిర్వాహకులు, యువతి, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో అన్నదానం

**మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 15**

గణేష్ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చిక్లీ గ్రామంలో ఏర్పాటు చేసిన బ్రదర్స్ యూత్ గణేష్ మండలి,మహసేన యూత్ గణేష్ మండలి ల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణపతి దేవునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి సాయికుమార్ గౌడ్, సనగారి నవీన్, చింటు గౌడ్, కరం నవీన్, ఆసిఫ్, రవి, రంజిత్, రాజ్ కుమార్, శేషి, భార్గవ్, కంఠం రాజు, బీఎస్పీ నాయకురాలు పద్మ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేత.


బీర్కూర్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్



బీర్కూరు మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బీర్కూరు గ్రామానికి చెందిన సింగని స్వప్నకు లయన్స్ క్లబ్ సభ్యులు కుట్టు మిషన్ అందజేశారు. లయన్స్ అధ్యక్షుడు మేకల గాలయ్య మాట్లాడుతూ., కష్టపడి పనిచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముందుకు వచ్చే మహిళలకు ఆర్థికంగా తోడు అందిస్తామని, ప్రతి ఒక్కరికి సహాయం చేయడానికి బీర్కూర్ లయన్స్ క్లబ్ శాఖ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సంతోష్ గుప్తా కిషోర్, విట్టల్, రషీద్ సంతోష్ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 15



రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. గణపతి నవ రాత్రుల సందర్భంగా పురస్కరించుకొని లంభోద రుడికి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ, నైవేద్యాలను సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో కొలిచారు. అనంతరం ఆయా గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాద్ అన్న కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మండప నిర్వాకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి తరలిన గౌడ సంఘం నాయకులు.

ఎల్లారెడ్డి సెప్టెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్





తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడి గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకరోత్సావానికి ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యం లో ఎల్లారెడ్డి మండల గౌడ సంఘం నాయకుల తో ఆదివారం తరలి వెళ్ళారు.ప్రమాణ స్వీకారం అనంతరం బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పూల బొకే ను అందచేశారు. అనంతరం ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్తో గౌడ సంఘం తరపున మాట్లా డారు. గీత కార్మికులకు అన్ని రకాలుగా అండ దండలు ఉండాలని గీత కార్మికులకు బీమా భృతి కల్పించాలని, గీత కార్మికులపై ఆప్కారి శాఖ దాడులు ఆపాలని ఈ సందర్భంగా తెలియజేశారు అందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు అన్ని రకాలుగా గౌడ సంఘాలను బలోపేతం చేస్తానని, ఆప్కారి శాఖ దాడులు లేకుండా తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి గౌడ సంఘం సభ్యులు సాయిరాం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గ్రైన్ కాడి బాలకిషన్ గౌడ్, రామా గౌడ్, చుక్క శ్రీనివాస్ గౌడ్, పాపయ్య గారి సురేందర్ గౌడ్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

## గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టనున్న పరమేశంను సన్మానించిన ఎల్లారెడ్డి వంజరి సంఘం నాయకులు..

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ : ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ను నియమిస్తూ గాంధారి మండలానికి చెందిన పరమేశంను ప్రభుత్వం ఖరారు చేయడం



తో ఆయన ఆదివారం ఎల్లారెడ్డి పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి వంజరి సంఘం నాయకులు గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ గా త్వరలో బాధ్యతలు చేపట్టనున్న పరమేశం ను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో వంజరి సంఘం నాయకులకు పదవి రావడం మాకెంతో సంతోషంగా ఉందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయుడు వంజరి కాశీరాం అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు, భూమయ్య, ఎల్లారెడ్డి సంఘం అధ్యక్షులు బాల్ కిషన్, వైస్ ఉపాధ్యక్షులు సర్కారం బాలకిషన్, లింగంపేట్ మండలానికి చెందిన నాయకుడు వంజరి ఎల్లమయ్య, ఎల్లారెడ్డి సంఘం నాయకులు వినోద్ కుమార్, రాములు. నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల నిర్వాహకులకు రథం అందజేత.

ఎడపల్లి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్





ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదులో గల మహాలక్ష్మి మందిరం వినాయక మండపాల నిర్వాహ కులకు గ్రామానికి చెందిన నాయకులు కందగట్ల రామచందర్ తన సొంత ఖర్చులతో సుమారు లక్ష ఇరువై వేలు వెచ్చించి రథాన్ని తయారు చేయించి, వినాయక నవరాత్రులు వినాయక నిమజ్జనంతో పాటు, దేవీ నవరాత్రి ఉత్సవాల్లో దేవి నిమజ్జనం కోసం అతని తయారుచేసి ఇస్తున్నట్లు కందిగట్ల రామచందర్ పత్రిక ముఖంగా ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., గ్రామంలో కొన్ని స్వచ్ఛంద సేవలు చేస్తూ, గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో రూరల్ సీఐ నరేష్, ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాయుడు శంకర్, నాయకులు ఎల్లయ్య యాదవ్, జనగాం మోహన్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్ ప్రవీణ్, మల్లెపూల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ ఇంజనీర్లకు ఘన సన్మానం

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 15



కామారెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో ఆదివారం రోజున సీనియర్ ఇంజనీర్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వ రయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఘనతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఇంజనీర్లకు లయన్స్ క్లబ్ తరఫున సన్మానించారు. సన్మాన గ్రహీతలు చిగులోపల్లి శ్రీనివాస్, (టౌన్ బిల్డర్ )కే.జ్యోతి, విద్యుత్ ఏఈ కామారెడ్డి చిలుక శ్రీనివాస్, ఏఈ బిక్నూర్ వి. ప్రదీప్ కుమార్, దోమకొండ ఏఈ లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్యాం గోపాల్, సెక్రటరీ ప్రవీణ్, కోశాధికారి ధర్మరాజు సీనియర్ మెంబర్ రాజన్న సార్, రఘు కుమార్ లఖ్ సన్మానం చేయడం జరిగిందని శ్యాం గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మిగతా లయన్స్ క్లబ్ మెంబర్స్ సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి దేవి యజ్ఞం... హాజరైన భక్తులు

బిక్కనూర్ సెప్టెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్





మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న తిరుమల ఇండస్ట్రీస్ లో ఆదివారం సరస్వతీ పీఠం ఆచార్యులు నరసింహా చార్యుల ఆధ్వర్యంలో సరస్వతి యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కుటుంబ సమేతంగా సరస్వతి యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన సరస్వతీ ప్రవచనాలు నిర్వహించారు .ప్రతి ఒక్కరికి భక్తి మార్గం కలిగి ఉండాలని చెప్పారు. భగవంతుని ఆశీస్సులు ఉంటే ప్రతి వ్యక్తి సమాజంలో అన్ని రంగాలలో ముందుకు పోతారని సూచించారు. ప్రతిరోజు అమ్మవారిని స్మరించుకుంటూ పూజలు నిర్వహించాలని ఆయన చెప్పారు. వ్యాపార పరంగా విద్యాపరంగా ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలంటే సరస్వతి కటాక్షం ఎంతో అవసరమని ఆయన సూచించారు. సరస్వతి యజ్ఞం అనంతరం భక్తులు, పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తిరుమల ఇండస్ట్రీలో నిర్వహించిన సరస్వతీ యజ్ఞంలో పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భాగస్వామ్యం అయ్యారు. యజ్ఞం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం నిర్వహించిన పబ్బపెట్టయ్య, పబ్బ వెంకటేశం, పబ్బ శ్రీనివాస్, పబ్బ చంద్రం, డీలర్ రాజుతో పాటు వారి కుటుంబ సభ్యులను భక్తులు అభినందించారు. లోక కళ్యాణార్థం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని వారు సూచించారు.

## అథ్లెటిక్స్ లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని.



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 15 : నిజామాబాద్ లో నాగారం మైదానంలో ఆదివారం సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలలో కామారెడ్డి లోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎం.అకిత (బీఎస్సీ ఎం.పి.సి ద్వితీయ సంవత్సరం ) 3000 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం నిలిచి మెడల్ కైవసం చేసుకున్నది. ఈనెల 19, 20 తారీకుల్లో హైదరాబాదులో నిర్వహించే జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు కళాశాల నుండి ప్రాతినిధ్యం వహించనున్నది.